## ఎస్‌బిఐ కార్డు యొక్క ముఖ్యమైన నియమ నిబంధనలు

1. ఫీజులు మరియు ఛార్జీలు

A. జాయినింగ్ ఫీజులు, వార్షిక ఫీజులు & రెన్యువల్ ఫీజులు

ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుకు (ఎస్‌బిఐ కార్డు) జాయినింగ్ ఫీజులు, వార్షిక ఫీజులు మరియు రెన్యువల్ ఫీజులు వర్తించబడతాయి. కార్డుదారుడిని బట్టి, ఆఫర్‌ని బట్టి ఈ ఫీజులు మారతాయి, క్రెడిట్ కార్డుకు అప్లై చేసే సమయంలో ఈ వివరాలు కార్డుదారుడికి తెలియజేయబడతాయి. వర్తించే జాయినింగ్ మరియు వార్షిక ఫీజులు నేరుగా కార్డుదారుడి ఖాతా నుంచి ఛార్జ్ చేయబడతాయి. అవి ఛార్జ్ చేయబడ్డ నెలలో కార్డుదారుని కార్డు స్టేట్‌మెంట్‌లో ఇవి ప్రదర్శించబడతాయి. ప్రాథమిక కార్డుదారుని ద్వారా తీసుకోబడ్డ అదనపు కార్డుల కొరకు ప్రత్యేక ఫీజులుంటాయి.

B. క్యాష్ అడ్వాన్స్ ఫీజులు

కార్డుదారుడు అత్యవసర పరిస్థితుల్లో భారతదేశంలోని ఏటిఎమ్‌లు/క్యాష్‌పాయింట్లు లేదా విదేశాల్లోని ఎటిఎమ్‌ల ద్వారా క్యాష్ పొందడానికి కార్డును ఉపయోగించవచ్చు. అటువంటి అన్ని ఛార్జీల పైనా లావాదేవీల ఫీజు విధించబడుతుంది. తరువాత స్టేట్‌మెంట్‌లో కార్డుదారునికి ఇది బిల్లింగ్ చేయబడుతుంది. డొమెస్టిక్ ఎస్‌బిఐ ఏటిఎమ్‌లు/క్యాష్‌పాయింట్ల వద్ద రూ. 2.5% లేదా రూ. 300 ఏది ఎక్కువ అయితే అది, ఇతర డొమెస్టిక్ ఏటిఎమ్‌లు వద్ద రూ. 300 లేదా 2.5% ఏది ఎక్కువ అయితే అది, అదేవిధంగా ఇంటర్నేషనల్ ఏటిఎమ్‌ల వద్ద గరిష్టంగా 3% లేదా రూ. 300ల్లో ఏది ఎక్కువ అయితే అది లావాదేవీ ఫీజుగా వసూలు చేయబడుతుంది. SBI Cards & Payment Services Private Limited (SBICPSL) విచక్షణ మేరకు లావాదేవీల ఫీజు మార్పు చెందించవచ్చు. అన్ని క్యాష్ అడ్వాన్స్‌లపైన క్యాష్ విత్‌డ్రా చేసుకున్న తేదీ నుంచి సెటిల్‌మెంట్ తేదీ వరకు సర్వీస్ టాక్స్ విధించబడుతుంది. ప్రస్తుతం నెలకు సర్వీస్ ఛార్జ్ 3.35%గా ఉంది [వార్షికంగా 40.2%]. SBICPSL విచక్షణకు లోబడి మార్పులు జరగవచ్చు.

C. ఓటిసి ఫీజులు

కార్డుదారుడు ఎంపిక చేయబడ్డ ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచీలు, ఎస్‌బిఐ అసోసియేట్ బ్యాంక్ బ్రాంచీల్లోనికి వెళ్లి, క్రెడిట్ కార్డు నెంబరు మరియు మొత్తాన్ని పేయీ రసీదులో పేర్కొంటూ బ్రాంచీ కౌంటర్‌లో ఆ మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా ఎస్‌బిఐ కార్డు బకాయిలను చెల్లించవచ్చు.

మీ బిల్లు చెల్లించిన తరువాత తక్షణం ఎక్నాలెడ్జ్‌మెంట్ రసీదు మీకు అందించబడుతుంది. రూ. 100 ప్లస్ వర్తించే టాక్సుల వద్ద ఈ సర్వీసు లభ్యం అవుతుంది.

D. ఛార్జీలు

ఎస్‌బిఐసిపిఎస్‌ఎల్ ద్వారా అందించే నిర్ధిష్ట సర్వీసుల కొరకు లేదా తన కార్డు ఖాతాకు సంబంధించి కార్డుదారుని ద్వారా జరిగే డిఫాల్ట్‌లకు నియతకాలానుసారంగా అనువర్తించబడే ఛార్జీలు మరియు ఫీజులను కార్డుదారుడు చెల్లించాల్సి ఉంటుంది.
కార్డుదారుడికి ముందస్తుగా సమాచారం అందించడం ద్వారా నియతకాలానుసారంగా ఏదైనా ఫీజులు లేదా ఫీజులను మార్చడానికి లేదా ఏదైనా కొత్త ఛార్జీలు లేదా ఫీజులను ప్రవేశపెట్టడానికి లేదా సముచితమైనదని భావించే చర్యల్ని చేపట్టడానికి SBICPSL తగిన హక్కును కలిగి ఉంటుంది.

E. వడ్డీలేని క్రెడిట్ పీరియడ్

మర్చంట్ ద్వారా సబ్మిట్ చేయబడ్డ క్లెయింలకు లోబడి వడ్డీ లేని ఉచిత క్రెడిట్ లిమిట్ 20 నుంచి 50 రోజుల వరకు ఉంటంది. అయితే, గత నెల బకాయి పూర్తిగా చెల్లించకపోయినా లేదా కార్డుదారుడు ఏదైనా ఏటిఎమ్/క్యాష్ పాయింట్ నుంచి డబ్బును ఉపయోగించుకున్నట్లయితే ఇది వర్తించదు.

F. ఫైనాన్స్ ఛార్జీలు (సర్వీస్ ఛార్జీలు)

కార్డుదారుని అతని బ్యాలెన్స్ మొత్తాన్ని చెల్లించాలని ఎంచుకోనట్లయితే, లావాదేవీలు జరిగిన తేదీ నుంచి అన్ని లావాదేవీలపైన మరియు కార్డుదారుని ద్వారా తీసుకోబడ్డ అన్ని క్యాష్ అడ్వాన్సులు తిరిగి పూర్తిగా చెల్లించేంత వరకు, నెలవారీ పర్సంటేజీ రేటు వద్ద ఫైనాన్స్ ఛార్జీలు చెల్లించాలి. కార్డు వడ్డీ రేటు డైనమిక్, కార్డుదారుని వినియోగం మరియు చెల్లింపు సరళిపై ఆధారితమైనది మరియు నియతకాలానుసారంగా సమీక్షకు లోబడి ఉంటుంది. ఫైనాన్స్ ఛార్జీల రేటు, లావాదేవీ తేదీ నుంచి ప్రతినెలా గరిష్టంగా 3.35% [40.2% ప్రతి సంవత్సరం]కు పెంచవచ్చు. ఫైనాన్స్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తే, సర్వీస్ టాక్సుల లెవీకి లోబడి ఉంటాయి. కార్డు బకాయి పూర్తిగా చెల్లించబడేంత వరకు కార్డుదారుడి ఖాతా నుంచి డెబిట్ చేయబడుతుంది.

క్యాష్ అడ్వాన్స్‌లపై లావాదేవీ తేదీ నుంచి చెల్లింపులు పూర్తిగా చేసేంత వరకు ఫైనాన్స్ ఛార్జీలు వర్తించబడతాయి.

**ఉదాహరణ 1** – కార్డు స్టేట్‌మెంట్ తేదీ - ప్రతి నెలా 15వ తేదీ

16 జూన్, 2015 నుంచి 15 జులై, 2015 వరకు చేయబడ్డ లావాదేవీలు

1. రూ. 5000లకు రిటైల్ కొనుగోళ్లు - 20 జూన్, 2015 నాడు
2. రూ. 7000ల నగదు విత్‌డ్రాలు - 10 జూన్, 2015 నాడు

15, జనవరి 2015 నుంచి గత బకాయి ఏదీ కూడా క్యారీ ఫార్వర్డ్ చేయబడలేదని భావించినట్లయితే, కార్డుదారుడు అతని 15 జులై స్టేట్‌మెంట్‌లో రూ. 12,000 లావాదేవీలతోపాటుగా రూ. 7,000 విత్‌డ్రా చేసుకోవడం వల్ల వర్తించే రేటు వద్ద 5 రోజులకు ఫైనాన్స్ ఛార్జీలు చూపించబడతాయి. కార్డుదారుడు బకాయిలను 5 ఆగస్టు, 2015 నాటికి చెల్లింపులు జరపాలి, అంటే, మొత్తం లేదా కనీస బకాయి మొత్తం మధ్య ఏదైనా, స్టేట్‌మెంట్ తేదీ నుంచి 20 రోజులు. మీ క్రెడిట్ కార్డు బకాయికి చేయబడే చెల్లింపులు మొదట మీ ఈఎమ్ఐ బ్యాలెన్స్ (ఏదైనా), దాని తరువాత బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ బ్యాలెన్స్ (ఒకవేళ ఏదైనా), రిటైల్ బ్యాలెన్స్‌ని క్లియర్ చేస్తుంది, చివరిగా మీ క్యాష్ బ్యాలెన్స్(ఒకవేళ ఏదైనా) ఉంటే దానిని సర్దుబాటు చేస్తుంది. రిటైల్ బ్యాలెన్స్ బకాయిపై వడ్డీ విధించని సందర్భాల్లో మినహా గత స్టేట్‌మెంట్ నుంచి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి మరియు లావాదేవీల తేదీ నుంచి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి.

బకాయి స్టేట్‌మెంట్‌లో ఎలాంటి క్యాష్ బ్యాలెన్స్ లేకపోవడం మరియు గత స్టేట్‌మెంట్ నుంచి ఎలాంటి క్యారీఫార్వర్డ్ లేకపోయినట్లయితే మరియు స్టేట్‌మెంట్ తేదీనాడు రిటైల్ బ్యాలెన్స్ బకాయి మొత్తం కూడా పూర్తిగా చెల్లించినట్లయితే, అటువంటి బ్యాలెన్స్‌లపై ఎలాంటి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడవు.

**ఉదాహరణ 2** – కార్డు స్టేట్‌మెంట్ తేదీ - ప్రతి నెలా 2వ తేదీ

3 జనవరి, 2015 నుంచి 2 ఫిబ్రవరి, 2015 వరకు చేయబడ్డ లావాదేవీలు

1. రూ. 10000లకు రిటైల్ కొనుగోళ్లు - 5 జనవరి, 2015 నాడు

2. రూ. 30,000లకు ఆన్‌లైన్ కొనుగోళ్లు - 15, జనవరి, 2015 నాడు

2 జనవరి, 2015 నుంచి గత బకాయి ఏదీ కూడా క్యారీ ఫార్వర్డ్ చేయబడలేదని భావించినట్లయితే, కార్డుదారుడు అతని 2 ఫిబ్రవరి స్టేట్‌మెంట్లో రూ. 40,000లకు సంబంధించిన లావాదేవీలను పొందుతాడు. కార్డుదారుడు బకాయికి విరుద్ధంగా 22 ఫిబ్రవరి, 2015 నాడు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది, అంటే, మొత్తం లేదా కనీస బకాయి మొత్తం మధ్య ఏదైనా, స్టేట్‌మెంట్ తేదీ నుంచి 20 రోజులు. మీ క్రెడిట్ కార్డు బకాయికి విరుద్ధంగా చేయబడే ఏదైనా చెల్లింపులు మొదట మీ ఈఎమ్ఐ బ్యాలెన్స్ (ఏదైనా), దాని తరువాత బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ బ్యాలెన్స్ (ఒకవేళ ఏదైనా), రిటైల్ బ్యాలెన్స్‌క్లియర్ చేస్తుంది, చివరిగా మీ క్యాష్ బ్యాలెన్స్ (ఒకవేళ ఏదైనా) ఉంటే దానిని సర్దుబాటు చేస్తుంది. రిటైల్ బ్యాలెన్స్ బకాయిపై వడ్డీ విధించని సందర్భాల్లో మినహా గత స్టేట్‌మెంట్ నుంచి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి మరియు లావాదేవీల యొక్క తేదీ నుంచి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి.

బకాయి స్టేట్‌మెంట్‌లో ఎలాంటి క్యాష్ బ్యాలెన్స్ లేకపోవడం మరియు గత స్టేట్‌మెంట్ నుంచి ఎలాంటి క్యారీఫార్వర్డ్ లేకపోయినట్లయితే మరియు స్టేట్‌మెంట్ తేదీ నాడు రిటైల్ బ్యాలెన్స్ బకాయి మొత్తం కూడా పూర్తిగా చెల్లించినట్లయితే, అటువంటి బ్యాలెన్స్‌లపై ఎలాంటి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడవు.

**ప్రతినెలా కూడా కనీస మొత్తాలను మాత్రమే చెల్లింపులు చేయడం ఫలితంగా మీ బకాయి మొత్తంపై తదుపరి వడ్డీ చెల్లింపులు కారణంగా కొంత కాలానికి తిరిగి చెల్లింపులు భారం అవుతాయి.** ఉదాహరణకు రూ. 5,000ల లావాదేవీకి ప్రతినెలా కనీస బకాయి మొత్తాన్ని చెల్లించినట్లయితే (ప్రతి నెలా రూ. 200ల కనీస మొత్తానికి లోబడి), మొత్తం బకాయిని తిరిగి చెల్లించడానికి 44 నెలలు పడుతుంది.

**ఉదాహరణ 3 -**

కార్డు స్టేట్‌మెంట్ తేదీ - ప్రతి నెలా 2వ తేదీ

3 మార్చి, 2015 నుంచి 2 ఏప్రిల్, 2015 వరకు చేయబడ్డ లావాదేవీలు

1. రూ. 5000లకు రిటైల్ కొనుగోళ్లు - 5 మార్చి, 2015 నాడు
2. రూ. 6,000లకు ఆన్‌లైన్ కొనుగోళ్లు - 15 మార్చి, 2015 నాడు

2 మార్చి, 2015 నుంచి గత బకాయి ఏదీ కూడా క్యారీ ఫార్వర్డ్ చేయబడలేదని భావించినట్లయితే, కార్డుదారుడు అతని 2 ఏప్రిల్ స్టేట్‌మెంట్‌లో రూ. 11,000లకు సంబంధించిన లావాదేవీలను పొందుతాడు. కార్డుదారుడు బకాయికి విరుద్ధంగా 22 ఏప్రిల్, 2015 నాడు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది, అంటే, మొత్తం లేదా కనీస బకాయి మొత్తం మధ్య ఏదైనా, స్టేట్‌మెంట్ తేదీ నుంచి 20 రోజులు.

కార్డుదారుడు కనీస బకాయి మొత్తం రూ. 550 (మొత్తం బకాయిలో 5%)ను 22 ఏప్రిల్, 2015లో చెల్లించినట్లుగా భావించండి, వర్తించే తేదీ నుంచి ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి మరియు ఇది మొత్తం బకాయికి జోడించబడుతుంది. వర్తించే రేటు నెలకు 3.35%గా పరిగణించినట్లయితే, దిగువ పేర్కొన్న విధంగా ఫైనాన్స్ ఛార్జ్ లెక్కించబడుతుంది.

రూ. 400 యొక్క బ్యాలెన్స్‌పై (మార్చి 5 నుంచి ఏప్రిల్ 22 వరకు) 49 రోజులకు:

(3.35*12)*(49/365)*5000/100= రూ. 269.83

రూ. 6000 యొక్క బ్యాలెన్స్‌పై (మార్చి 15 నుంచి ఏప్రిల్ 22 వరకు) 39 రోజులకు:

(3.35*12)*(39/365)*6000/100= రూ. 257.72

రూ. 10450 యొక్క బ్యాలెన్స్‌పై (ఏప్రిల్ 22 నుంచి మే 2వ తేదీ) 10 రోజులకు:

(3.35*12)*(10/365)*10450/100= రూ. 115.09

ఛార్జ్ చేయబడ్డ మొత్తం వడ్డీ = రూ. 642.64

కొనుగోలు మొత్తంలో బకాయి మొత్తం వడ్డీ ఛార్జీలు, ఫీజులు మరియు ఛార్జీలు, అనువర్తించబడే పన్నులు అన్నీ కూడా మే, 2వ తేదీ నాటి స్టేట్‌మెంట్‌లో బకాయి మొత్తంగా పేర్కొనబడుతుంది.

3 ఏప్రిల్, 2015 నుంచి 2 మే, 2015 వరకు కార్డుదారుడు ఎలాటి లావాదేవీలు జరపలేదని భావించండి.

ఒకవేళ కార్డుదారుడు ప్రతి నెలా కూడా కనీస బకాయి మొత్తం (5%) చొప్పున మరియు వడ్డీ మొత్తాన్ని చెల్లిస్తూ పోతున్నట్లయితే, బకాయి 20 నెలలు (100%/5%-20) తీరుతుంది.

G. పేమెంట్ గడువు తేదీ నాటికి కనీస బకాయి మొత్తం చెల్లించనట్లయితే లేటు ఫీజు ఛార్జీలు వర్తించబడతాయి.

రూ. 0 - రూ. 200 ల మొత్తం బకాయికి నిల్;

రూ. 200 నుంచి రూ. 500 వరకు ఉండే మొత్తం బకాయికి రూ. 100;

రూ. 500 నుంచి రూ. 1000 వరకు ఉండే మొత్తం బకాయికి రూ. 200;

రూ. 1,000 కంటే ఎక్కువ మరియు రూ. 10,000 వరకు ఉండే మొత్తం బకాయికి రూ. 500;
రూ. 10,000 కంటే ఎక్కువగా ఉన్న మొత్తం బకాయికి రూ. 750.

**ఉదాహరణ 1 -**

కార్డు స్టేట్‌మెంట్ తేదీ - ప్రతి నెలా 2వ తేదీ

3 జనవరి, 2015 నుంచి 2 ఫిబ్రవరి, 2015 వరకు చేయబడ్డ లావాదేవీలు

1. రూ. 5000లకు రిటైల్ కొనుగోళ్లు - 5 జనవరి, 2015 నాడు

2. రూ. 5000లకు ఆన్‌లైన్ కొనుగోళ్లు - 15 జనవరి, 2015 నాడు

2 జనవరి, 2015 నుంచి గత బకాయి ఏదీ కూడా క్యారీ ఫార్వర్డ్ చేయబడలేదని భావించినట్లయితే, కార్డుదారుడు అతని 2 ఫిబ్రవరి స్టేట్‌మెంట్లో రూ. 40,000లకు సంబంధించిన లావాదేవీలను పొందుతాడు. కార్డుదారుడు బకాయికి విరుద్ధంగా 22 ఫిబ్రవరి, 2015 నాడు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది, అంటే, మొత్తం లేదా కనీస బకాయి మొత్తం మధ్య ఏదైనా, స్టేట్‌మెంట్ తేదీ నుంచి 20 రోజులు.
22 ఫిబ్రవరి, 2015 నాటికి కార్డుదారుని ద్వారా ఎలాంటి పేమెంట్ చేయనట్లయితే, అతడి నుంచి రూ. 500 లేట్ పేమెం ఫీజు వసూలు చేయబడుతుంది (రూ. 1,000 కంటే ఎక్కువ మరియు రూ. 10,000 వరకు రూ. 500)

**ఉదాహరణ 2 -**

కార్డు స్టేట్‌మెంట్ తేదీ - ప్రతి నెలా 2వ తేదీ

3 ఫిబ్రవరి, 2015 నుంచి 2 మార్చి, 2015 వరకు చేయబడ్డ లావాదేవీలు

1. రూ. 2,000లకు రిటైల్ కొనుగోళ్లు - 8 ఫిబ్రవరి, 2015 నాడు

2. రూ. 2,500లకు ఆన్‌లైన్ కొనుగోళ్లు - 19 ఫిబ్రవరి, 2015 నాడు

2 ఫిబ్రవరి, 2015 నుంచి గత బకాయి ఏదీ కూడా క్యారీ ఫార్వర్డ్ చేయబడలేదని భావించినట్లయితే, కార్డుదారుడు అతని 2 మార్చి స్టేట్‌మెంట్‌లో రూ. 4,500లకు సంబంధించిన లావాదేవీలను పొందుతాడు. కార్డుదారుడు బకాయికి విరుద్ధంగా 22 మార్చి, 2015 నాడు

చెల్లింపులు చేయాల్సి ఉంటుంది, అంటే, మొత్తం లేదా కనీస బకాయి మొత్తం మధ్య ఏదైనా, స్టేట్‌మెంట్ తేదీ నుంచి 20 రోజులు.

22 మార్చి, 2015 నాటికి కార్డుదారుని ద్వారా ఎలాంటి పేమెంట్ చేయనట్లయితే, అతడి నుంచి రూ. 500 లేట్ పేమెంట్ ఫీజు వసూలు చేయబడుతుంది (రూ. 1000 కంటే ఎక్కువ మరియు రూ. 10,000 వరకు రూ. 500)

H. ఓవర్ లిమిట్ ఛార్జీలు - క్రెడిట్ లిమిట్ దాటిన తరువాత కూడా కార్డుదారుని ద్వారా చేయబడే లావాదేవీ ప్రయత్నాలను సేవా మర్యాదలో భాగంగా ఎస్‌బిఐ కార్డు ఆమోదించవచ్చు. బకాయి మొత్తం క్రెడిట్ లిమిట్‌ని అధిగమించినట్లయితే, ఓవర్ లిమిట్ మొత్తంపై 2.5% లేదా రూ. 500ల్లో ఏది ఎక్కువ అయితే దానిని ఓవర్ లిమిట్ ఫీజుగా విధించబడుతుంది. ఫీజులు మరియు/లేదా వడ్డీ ఛార్జీల కారణంగా ఓవర్ లిమిట్ పరిస్థితి చోటు చేసుకోవచ్చు.

I. చెక్ బౌన్స్ అయినట్లయితే, చెక్కు మొత్తంలో 2% (కనిష్టంగా రూ. 350 మరియు గరిష్టంగా రూ. 500).

J. ఇతర ఛార్జీలు:

- చెల్లుబాటు కాని చెక్కు ఫీజు: చెక్కు మొత్తం యొక్క 2%, కనిష్టంగా రూ. 350 మరియు గరిష్టంగా 350.
- కార్డు రీప్లేస్‌మెంట్ ఫీజు: రూ. 100/-
- ఛార్జిస్లిప్ తిరిగి పొందే ఫీజు: రూ. 225/-
- చెక్ పికప్ ఫీజు: రూ. 90
- స్టేట్‌మెంట్ తిరిగి పొందే ఫీజు: 2 నెలల కంటే ఎక్కువ కాలం స్టేట్‌మెంట్ కొరకు ప్రతి స్టేట్‌మెంట్‌కు రూ. 100
- విదేశీ కరెన్సీ లావాదేవీల ఫీజు: 3.5%.
  విదేశీ మారక ద్రవ్యాన్ని రూపాయాల్లో మార్చడానికి ఉపయోగించే రేటు వీసా/మాస్టర్ కార్డు ద్వారా నిర్ణయించబడుతుంది, సాధారణంగా ఎస్‌బిఐ కార్డు ద్వారా లావాదేవీ సెటిల్‌మెంట్ చేయబడ్డ నాడు అమల్లో ఉన్న మార్పిడి రేట్లు ఆధారంగా ఇది ఉంటుంది, లావాదేవీలు జరిపిన తేదీ ఇది ఒక్కటి కాదు. వీసా/మాస్టర్ కార్డు ద్వారా పంచుకోబడ్డ మార్పిడి చెందించిన భారతీయ రూపాయలపై 3.5% విదేశీ కరెన్సీ లావాదేవీల ఫీజు విధించబడుతుంది.

2. పరిమితులు

SBICPSL అంతర్గత క్రెడిట్ ప్రమాణాల ఆధారంగా క్రెడిట్ లిమిట్ మరియు క్యాష్ లిమిట్‌లు కేటాయించబడతాయి. (ప్రాథమిక ఖాతాదారుని వలేసే యాడ్-ఆన్ కార్డుదారులకు కూడా అదే లిమిట్‌లు పంచుకోబడతాయి.) కార్డుదారుని కార్డు అందించే సమయంలో ఈ లిమిట్‌లు తెలియజేయబడతాయి. క్రెడిట్ లిమిట్ మరియు క్యాష్‌లిమిట్‌లు ప్రతి స్టేట్‌మెంట్‌లో కార్డుదారునికి తెలియజేయండి. స్టేట్‌మెంట్ జనరేట్ చేసే సమయంలో లభ్యం అయ్యే క్రెడిట్ లిమిట్ (అంటే వినియోగించుకోవడానికి లభ్యం అయ్యే క్రెడిట్ లిమిట్) స్టేట్‌మెంట్‌లో భాగంగా అందించబడతాయి. SBICPSL కార్డుదారుని ఖాతాని నియతకాలానుసారంగా సమీక్షించబడుతుంది మరియు అంతర్గత ప్రమాణాలకు అనుగుణంగా కార్డుదారుని కార్డు లిమిట్ పెంచడం లేదా తగ్గించడం జరుగుతుంది. తమ క్రెడిట్ లిమిట్ పెంచాలని కోరుకునే ఖాతాదారులు SBICPSLకు ఈ విషయాన్ని రాతపూర్వకంగా తెలియజేస్తూ, తమ ఆదాయాన్ని ప్రకటించే ఆర్థిక పత్రాలను అందించాల్సి ఉంటుంది. SBICPSL, దాని పూర్తి విచక్షణ మేరకు మరియు ఇవ్వబడ్డ కొత్త డాక్యుమెంట్ల ఆధారంగా, కార్డుదారుని క్రెడిట్ లిమిట్‌ను పెంచవచ్చు.

3. బిల్లింగ్ మరియు స్టేట్‌మెంట్

a) SBICPSL, గత స్టేట్‌మెంట్ నుంచి కార్డు యాక్టివ్‌గా ఉన్నట్లయితే, కార్డుదారుని ఖాతాలోనికి డెబిట్ అయిన లావాదేవీలు మరియు క్రెడిట్ అయిన పేమెంట్‌లను చూపిస్తూ కార్డుదారునికి నెలవారీ స్టేట్‌మెంట్‌ని పంపుతుంది. SBICPSL లావాదేవీల స్టేట్‌మెంట్‌ని తమ రికార్డుల్లో ఉన్న మెయిలింగ్ చిరునామాకు లేదా రికార్డుల్లో ఉన్న ఈ మెయిల్ ఐడి ద్వారా ముందస్తుగా నిర్ణయించబడ్డ తేదీనాడు ఈ మెయిల్ స్టేట్‌మెంట్‌ని పంపుతుంది.

b) క్రెడిట్‌కార్డులు కార్డుదారులకు రివాల్వింగ్ క్రెడిట్ సదుపాయాన్ని అందిస్తుంది. స్టేట్‌మెంట్ మీద ప్రింట్ చేయబడ్డ కనీస మొత్తం బకాయిని మాత్రమే చెల్లించేందుకు కార్డుదారుడు ఎంచుకోవచ్చు మరియు అటువంటి పేమెంట్‌ని మీ స్టేట్‌మెంట్ మీద ముద్రించబడ్డ చెల్లింపు గడువు తేదీలోగా పంపాల్సి ఉంటుంది. బ్యాలెన్స్ బకాయి తదుపరి స్టేట్‌మెంట్‌లకు క్యారీ ఫార్వర్డ్ చేయబడవచ్చు. కార్డుదారుడు కనీస మొత్తం బకాయికి పైన మొత్తం బకాయిని లేదా దానిలో పాక్షిక మొత్తాన్ని చెల్లించేందుకు కూడా ఎంచుకోవచ్చు. గత స్టేట్‌మెంట్‌ల్లో చెల్లించని కనీస బకాయి మొత్తం

కార్డుదారుని ప్రస్తుత కనీసం బకాయి మొత్తం, కార్డుదారుని క్రెడిట్ లిమిట్‌ని అధిగమించిన బకాయికి జతచేయబడుతుంది.

కనీస బకాయి మొత్తం అనేది మొత్తం బకాయిలో 5% లేదా రూ. 200 (ఏది ఎక్కువైతే అది) ప్లస్ మొత్తం అనువర్తించే టాక్సులు మరియు ఈఎమ్ఐ (కేవలం ఈఎమ్ఐ ఆధారిత ఉత్పత్తుల్లో మాత్రమే.) క్యాష్ లేదా క్రెడిట్ లిమిట్ అధిగమించినప్పుడు ఓవర్ లిమిట్ (ఓవిఎల్) మొత్తం ఎమ్ఎడికి చేర్చబడుతుంది. గత స్టేట్‌మెంట్‌ల్లో ఏదైనా చెల్లించని ఎండి, ఏదైనా ఉన్నట్లయితే అది కూడా కనీస మొత్తం బకాయికి చేర్చబడుతుంది.

c) కార్డు బకాయిల నిమిత్తం చేయబడ్డ చెల్లింపులు తదుపరి స్టేట్‌మెంట్‌లో ధృవీకరించబడతాయి.

d) కార్డుదారుని యొక్క కార్డుపై అందుకోబడ్డ పేమెంట్‌లు కనీస బకాయి మొత్తాలు (దీనిలో అనువర్తించబడే అన్ని టాక్సులు + లోన్ ప్లాన్‌లపై ఈఎమ్ఐ + మొత్తం బకాయి యొక్క 5% ), ఫీజులు & ఇతర ఛార్జీలు, వడ్డీ ఛార్జీలు, బ్యాలెన్స్ బదిలీ బకాయిలు, కొనుగోలు బకాయి మరియు క్యాష్ అడ్వాన్సులకు ఇదే క్రమంలో సర్దుబాటు చేయబడుతుంది.

e) కార్డుకు సంబంధించిన చెల్లింపులను ఈ దిగువ పేర్కొన్న ఏదైనా మార్గంలో చేయవచ్చు: స్టేట్‌మెంట్ వెనకభాగంలో ఇవ్వబడ్డ మెయిల్ చిరునామాకు చెక్కు లేదా డ్రాఫ్ట్‌ని మెయిలింగ్ చేయడం ద్వారా మీ నగరం లేదా ఏదైనా నిర్ధారిత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీల్లో ఉంచబడ్డ ఎస్‌బిఐ కార్డు డ్రాప్ బాక్సుల్లోనికి చెక్కు లేదా డ్రాఫ్ట్‌ని వేయడం ద్వారా చెక్కు/డ్రాఫ్ట్‌ని ''ఎస్‌బిఐ కార్డ్ నెంబరు xxxx xxxx xxxx xxxx" పేరిట తీయాల్సి ఉంటుంది.
ఇసిఎస్: ప్రధాన నగరాల్లో ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ (ఇసిఎస్) ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

f) బిల్లు బకాయిలను చెల్లించడానికి ఎస్‌బిఐ కార్డు విభిన్న విధానాలను అందిస్తుంది, నెలవారీ స్టేట్‌మెంట్ వెనక మరియు ఎస్‌బిఐ కార్డు వెబ్‌సైట్‌లో ఈ వివరాలను పొందుపరచబడతాయి.

g) బిల్లింగ్ వివాదాలు: స్టేట్‌మెంట్ తేదీ నుంచి 30 రోజల్లోగా స్టేట్‌మెంట్‌లోని ఏదైనా తేడాలను కార్డుదారుడు SBICPSL దృష్టికి తెచ్చినప్పుడు మరియు SBICPSL ద్వారా ఈ లోపాలు సరైనవి అని నిర్ధారించినరపపుడు మినహా స్టేట్‌మెంట్‌ల్లోని అన్ని వివరాలు కూడా సరైనవిగా పరిగణించబడతాయి. అటువంటి సమాచారం అందుకున్నప్పుడు SBICPSL తాత్కాలిక

ప్రాతిపదికన అటువంటి ఛార్జ్‌ని రివర్స్ చేస్తుంది. తదుపరి విచారణ పూర్తి చేసిన తరువాత, అటువంటి ఛార్జ్‌లకు కార్డుదారుడి ఖాతా బాధ్యత వహిస్తే, ప్రతి ఛార్జ్ స్లిప్‌కు రూ. 225 చొప్పున ఛార్జ్ స్లిప్ పునరుద్ధరణ ఛార్జీలతోపాటుగా తదుపరి స్టేట్‌మెంట్‌లో జోడించబడతాయి.

h) కస్టమర్ ఫిర్యాదుల పరిష్కారం: లేవనెత్తబడ్డ అన్ని ఫిర్యాదుల పరిష్కారాలను నోడల్ ఆఫీసర్, పివో బాక్స్ నెంబరు: 28 - జిపివో, న్యూఢిల్లీ - 110001కు లేదా ఈ మెయిల్ ద్వారా Nodalofficer@sbicard.comకు పంపాలి.

i) సంప్రదించు వివరాలు:

**అన్ని ఫోన్ల కొరకు:** 39 02 02 02 (మొబైల్ నుంచి కాల్ చేస్తున్నట్లయితే మీ నగరం STD కోడ్‌ని ముందు చేర్చండి.)

**BSNL/MTNL నుంచి:** 1860 180 1290/1800 180 1290

**SBI రైల్వే క్రెడిట్ కార్డు కొరకు:** భారతదేశంలోని ఏ ప్రాంతం నుంచి అయిన SBI రైల్వే క్రెడిట్ కార్డు కొరకు సంప్రదించండి.

**అన్ని ఫోన్ల కొరకు:** 39 02 12 12 (మొబైల్ నుంచి కాల్ చేస్తున్నట్లయితే మీ నగరం STD కోడ్‌ని ముందు చేర్చండి.) BSNL/MTNL నుంచి: : 1800 180 1295

**సమాచారం:** మెయిల్ ద్వారా, రాతపూర్వకంగా మేనేజర్- కస్టమర్ సర్వీసెస్, SBI Cards & Payment Services Pvt. Ltd., DLF ఇన్ఫినిటీ టవర్స్, టవర్స్ C, 12వ అంతస్థు, బ్లాక్ 2, బిల్డింగ్ 3, DLF సైబర్ సిటీ గుర్‌గావ్-122002 (హర్యానా) ఇండియా www.sbicard.com లేదా పివో బాక్స్ 28- జిపివో, న్యూ ఢిల్లీ - 110001ను సంప్రదించండి.
feedback@sbicard.comకు ఈ మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

4. డిఫాల్ట్

ఢిఫాల్ట్ అయినట్లయితే, కార్డు ఖాతాపై ఏదైనా బకాయిలను సెటిల్ చేయడం కొరకు నియతకాలానుసారంగా కార్డుదారునికి పోస్ట్, ఫ్యాక్స్, టెలిఫోన్, ఈ మెయిల్, SMS మెసేజ్‌ల ద్వారా రిమైండర్‌లు పంపబడతాయి లేదా గుర్తు చేయడానికి, ఫాలోప్ చేయడానికి మరియు బకాయిలను సేకరించడం కొరకు, తృతీయపక్షాలను నియమించుకోవడం జరుగుతుంది. ఆ

విధంగా నియమించబడ్డ ఏదైనా తృతీయ పక్షం, రుణ సేకరణకు సంబంధించి నైతిక ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలి.

వర్తించే ఛార్జీలు, ఇంకా కార్డు ఖాతాకు ఛార్జ్ కానివాటితో సహా కార్డు ఖాతా మీద మొత్తం బకాయిలు తక్షణ బకాయిలు అవుతాయి మరియు ప్రాథమిక కార్డుదారుడు మరణించిన లేదా దివాళా తీసినా SBICPSLకు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది మరియు కార్డు ఖాతా తక్షణం రద్దు చేయబడుతుంది. కార్డు ఖాతాపై ఏదైనా బకాయిని సెటిల్ చేయడానికి ప్రాథమిక కార్డుదారుని ఎస్టేట్ బాధ్యత వహిస్తుంది, అటువంటి బకాయిలను రికవర్ చేసుకోవడానికి అయ్యే లీగల్ ఫీజులు మరియు వ్యయాలతో సహా అన్ని ఖర్చులకు విరుద్ధంగా SBICPSLకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. అటువంటి తిరిగి చెల్లింపులు బకాయిలపై  అప్పుడు అమల్లో ఉన్న ఫైనాన్స్ ఛార్జీలు విధించడాన్ని కొనసాగించే హక్కు SBICPSLకు దాఖలు పడియుంటుంది.

5. కార్డుదారుడిని తొలగింపు/ పునరుద్ధరణ

a) SBICPSLకు రాతపూర్వకంగా తెలియజేయడం ద్వారా లేదా ఎస్‌బిఐ కార్డ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం ద్వారా మరియు కార్డు(లు) ముక్కలు చేయడం ద్వారా కార్డుదారుడు అగ్రిమెంట్ ముగిస్తుంది, రాతపూర్వక అభ్యర్థన ద్వారా యాడ్ ఆన్ కార్డులతో సహా అన్ని కార్డులు కూడా రద్దు చేయబడతాయి. కార్డు ఖాతాపై ఉన్న అన్ని బకాయి మొత్తాలను చెల్లించిన తరువాత రద్దు కావడం అమల్లోనికి వస్తుంది. ప్రోరేటా ప్రాతిపదికన ఎలాంటి వార్షిక, జాయినింగ్ లేదా రెన్యువల్ ఫీజులు రీఫండ్ చేయబడవు.

b) వ్యాపార లేదా భద్రతా కారణాల వల్ల అవసరం అని SBICPSL భావించినప్పుడు మరియు/లేదా చట్టాన్ని అమలు చేసే సంస్థ మరియు/లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ మరియు/ లేదా SBICPSL మరియు దాని ఖాతాదారునికి వర్తించే చట్టాలు మరియు నిబంధనల ద్వారా అభ్యర్థించినప్పుడు, ఎలాంటి ముందస్తు నోటీస్ ఇవ్వకుండానే కార్డుదారుడు ఖాతాను ఉపయోగించడాన్ని ఎస్‌బిఐసిపిఎస్ఎల్ నిరోధించడం, తొలగించడం లేదా సస్పెండ్ చేయడం చేయవచ్చు.

బకాయిలను చెల్లించడంలో డిఫాల్ట్ అయినా లేదా పొడిగించబడిన క్రెడిట్ లిమిట్ అధిగమించినా, క్రెడిట్ కార్డుపై సదుపాయాలను SBICPSL సస్పెండ్ చేయవచ్చు. అగ్రిమెంట్ ముగిసిన తరువాత లేదా కార్డు ఖాతా వినియోగించడం సస్పెండ్ చేసినప్పుడు కార్డును ఉపయోగించరాదు.

c) అటువంటి పరిస్థితుల్లో, కార్డుదారుడు తప్పనిసరిగా (ఏదైనా డిఫాల్ట్ లేదా చట్టపరంగా అభ్యర్థించబడ్డ ఇతర నోటీస్‌కు లోబడి) తక్షణం SBICPSLలకు ఖాతాపై మొత్తం బకాయిని చెల్లించాలి. ఖాతాకు ఇంకా ఛార్జ్ చేయని అన్ని లావాదేవీలు మరియు ఇతర మొత్తాలతో సహా ఒప్పందం క్రింద SBICPSL కు ఉన్న మొత్తం బకాయిలు దీనిలో చేర్చబడతాయి. కార్డుదారుడు అటువంటి మొత్తాలను పూర్తిగా చెల్లించేంత వరకు కూడా కార్డుదారుని ఖాతా మూసివేయబడినట్లుగా పరిగణించబడదు.

6. కార్డు పోవడం/దొంగతనం చేయడం/ దుర్వినియోగం

a) ప్రాథమిక లేదా అదనపు క్రెడిట్ కార్డు పోయినా, దొంగిలించబడ్డా, దుర్వినియోగం చేయబడ్డనట్లుగా, గడువు సమయంలో అందుకోకపోవడం లేదా కార్డుదారుని అనుమతి లేకుండా కార్డు వినియోగించబడుతున్నట్లుగా అతడు లేదా ఆమె అనుమానించినట్లయితే వెంటనే కార్డుదారుడు SBICPSLను సంప్రదించాలి. కార్డు పోయినట్లుగా నివేదించినట్లయితే, తరువాత కార్డుదారునికి దొరికినా కూడా ఎటువంటి పరిస్థితుల్లో దానిని ఉపయోగించరాదు, కర్ణదిశగా దానిని రెండు సగాలుగా చించి పారవేయాలి.

- కార్డుదారుడు ఐవిఆర్ లేదా మా వెబ్‌సైట్ www.sbicard.com లో లేదా ఎస్ఎమ్ఎస్ ఆధారిత సర్వీస్ ద్వారా తక్షణం బ్లాక్ చేయవచ్చు.
- మీ పోయిన/దొంగిలించబడ్డ కార్డును బ్లాక్ చేయడం కొరకు మీరు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబరు నుంచి బ్లాక్ XXXX అని 5676791కు SMS పంపాలి (XXXX = మీ కార్డు నెంబరు చివరి 4 అంకెలు). మీరు అభ్యర్థించిన 5 నిమిషాల్లోగా మీకు ధృవీకరణ SMS అందుకోనట్లయితే, కార్డు బ్లాక్ కానట్లుగా భావించండి. ఏ విధమైన దుర్వినియోగం చేయకుండా కార్డును తక్షణం కార్డును బ్లాక్ చేయడం దయచేసి కాల్ చేయండి.

b) కార్డు పోయిందనే విషయాన్ని నివేదించే సమయానికి ముందు కార్డు ఖాతాపై జరిగే ఏదైనా లావాదేవీలకు SBICPSL బాధ్యత వహించదు. కార్డుదారుడు దీనికి పూర్తిగా బాధ్యత వహించాలి. కార్డు పోయినట్లుగా SBICPSL కు తగిన నోటిఫికేషన్ అందుకున్న తరువాత కార్డుదారుని తదుపరి లయబిలిటీ గరిష్టంగా రూ. 1000కు పరిమితం చేయబడుతుంది. (ఎస్‌బిఐ గోల్డ్ కార్డుదారులకు నిల్) కార్డు పోవడం లేదా దొంగిలించడం గురించి SBICPSL కు నోటిఫై చేయడానికి అదనంగా, కార్డుదారుడు క్రెడిట్ కార్డు(లు) యొక్క చౌర్యం గురించి పోలీసులకు

తెలియజేయాలి మరియు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. కార్డుదారుని యొక్క సమ్మతి లేదా అదనపు కార్డుదారుని యొక్క సమ్మతితో కార్డు లేదా పిన్‌ను ఎవరైనా దుర్వినియోగం చేసినట్లయితే, కలిగే నష్టాలకు కార్డుదారుడు బాధ్యత వహించాలి.

c) కార్డుదారుడు మోసపూరితంగా వ్యవహరించినట్లయితే, అన్ని నష్టాలకు కార్డుదారుడు బాధ్యత వహిస్తాడు. కార్డుదారుడు మోసపూరితంగా వ్యవహరించినట్లయితే, అన్ని నష్టాలకు కార్డుదారుడు బాధ్యత వహిస్తాడు. కార్డుదారుడు SBICPSL ద్వారా పేర్కొనబడ్డ భద్రతా నిబంధనలను పాటించడంలో విఫలమైనప్పుడు ఇది వర్తించబడవచ్చు.

d) SBICPSL కార్డుదారుడు లేదా ఎవరైనా అదనపు కార్డుదారుడిని రిఫర్ చేయకుండానే, కార్డు లేదా పిన్ పోవడం, దొంగిలించడం లేదా దుర్వినియోగం చేయడానికి సంబంధించి SBICPSL సరైనదని భావించే ఏదైనా సమాచారాన్ని పోలీస్ లేదా ఇతర సంబంధిత అధికారులకు ఇస్తుంది.

e) మీ క్రెడిట్ కార్డు ఖాతాకు సంబంధించిన కాంటాక్ట్ వివరాల్లో మార్పు ఉన్నట్లయితే, మీ కొత్త మరియు గత కాంటాక్ట్ వివరాలను సిస్టమ్‌కు తెలియజేయాలి. మీ కాంటాక్ట్ వివరాలను మా రికార్డుల్లో తాజాగా ఉంచుకోవాలని మీకు సలహా ఇవ్వబడుతోంది.

8. వెల్లడి

ఉనికి ఉన్న లేదా ఏదైనా భవిష్యత్తు క్రెడిట్ బ్యూరోలకు కార్డుదారుని యొక్క సమాచారాన్ని, కార్డుదారునికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అందించే అధికారం ఎస్‌బిఐసిపిఎస్ఎల్‌కు ఉన్నట్లుగా కార్డుదారుడు ధృవీకరిస్తున్నాడు మరియు ఇటువంటి సమాచారంలో కార్డుదారుని ద్వారా పాజిటివ్ లేదా నెగిటివ్ పనితీరు/డిఫాల్ట్ కావడం వంటి సమాచారం ఉండవచ్చు. అటువంటి అప్‌డేట్ క్రెడిట్ బ్యూరో రిపోర్టులో కనిపించడానికి 45 నుంచి 60 రోజులు పడుతుంది. భారతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క పనితీరు మరియు స్థిరత్వాన్ని మెరుగుపరచడం కొరకు భారత ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) యొక్క ఒక చొరవనే క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (SBICPSL), బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల మధ్య సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి ఒక సమర్థవంతమైన యంత్రాంగం అందించడానికి ఆర్‌బిఐ చర్యల్లో భాగంగా ఇది ఏర్పాటు చేయబడింది, తద్వారా కార్డుదారుడు వివిధ సంస్థల నుంచి  మెరుగైన నిబంధనలతో కార్డును పొందవచ్చు.

చెల్లింపులు జరపడంలో డిఫాల్ట్ అవ్వడంతో సహా కార్డుదారుని యొక్క సమాచారాన్ని ఆర్థిక సంస్థకు, యజమాని మరియు SBICPSLకు ద్వారా నియమించబడ్డ తృతీయ పక్షాలకు, కార్డుఖాతాల సరైన ఆపరేషన్, వెరిఫికేషన్ మరియు ఇతర అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల కొరకు పంచుకునే అధికారం SBICPSL కు కార్డుదారుడు తదుపరి ధృవీకరిస్తున్నాడు.
SBICPSL లేదా దాని గ్రూపు కంపెనీలు, సబ్సిడరీలు, అఫిలియేట్లు మరియు/లేదా అసోసియేట్ల ద్వారా అందించబడే వివిధ ఉత్పత్తులు మరియు సేవలను మార్కెటింగ్ చేసుకోవడానికి ఏదైనా మాతృ, సబ్సిడీ, అఫిలియేట్ లేదా SBICPSL యొక్క అసోసియేట్‌కు SBICPSL, కార్డుదారుని యొక్క సమాచారాన్ని పంచుకోవచ్చు.

ఆర్‌బిఐ కార్డు యొక్క అత్యంత ముఖ్యమైన నియమనిబంధనలు www.sbicard.comవద్ద కూడా లభ్యం అవుతాయి.

1: ఛార్జీల షెడ్యూల్

| | |
|---|---|
| **ఫీజులు** | |
| జాయినింగ్ ఫీజు (ఒక్కసారి) | రూ. 4999 వరకు |
| వార్షిక ఫీజు (ప్రతి సంవత్సరం) | రూ. 4999 వరకు |
| యాడ్ ఆన్ ఫీజు ( ప్ర.సం) | నిల్ |
| **క్రెడిట్ పొడిగింపు** | |
| వడ్డీలేని క్రెడిట్ పీరియడ్ | 20 నుంచి 50 రోజులు (రిటైల్ కొనుగోళ్లపైన మాత్రమే వర్తించబడుతుంది మరియు గత నెల బకాయి మొత్తం పూర్తిగా చెల్లించినట్లయితేనే) |
| ఫైనాన్స్ ఛార్జీలు# | లావాదేవీ తేదీ నుంచి ప్రతి నెలా 3.35% (40.2% సాలీనా) |
| కనీస మొత్తం బకాయి | మొత్తం బకాయిలో 5% (కనీసం. రూ. 200) +అన్ని అనువర్తించే టాక్సులు + ఇఎమ్ఐ (రుణాల విషయంలో అయితే) |
| **క్యాష్ అడ్వాన్స్** | |
| క్యాష్ అడ్వాన్స్ ఫీజులు | క్రెడిట్ లిమిట్ యొక్క 80% వరకు (గోల్డ్ మరియు టైటానియం కొరకు గరిష్టంగా 12K/రోజుకు, ప్లాటినం మరియు సిగ్నేచర్ కార్డులకు 15K/రోజుకు |
| ఫ్రీ క్రెడిట్ పీరియడ్ | నిల్ |
| ఫైనాన్స్ ఛార్జీలు# | విత్ డ్రా తేదీ తేదీ నుంచి ప్రతి నెలా 3.35% (40.2% సాలీనా) |
| క్యాష్ అడ్వాన్స్ ఫీజులు | |
| ఎస్‌బిఐ ఏటిఎమ్‌లు/ఇతర దేశీయ ఏటిఎమ్‌లు | 2.5% - కనీసం రూ. 300 |
| అంతర్జాతీయ ఏటిఎమ్‌లు | 3.0% - కనీసం రూ. 300 |
| **ఇతర ఛార్జీలు మరియు ఫీజులు** | |
| క్యాష్ పోటిసి | రూ.100 |

| | |
|---|---|
| చెక్ పికప్ | రూ. 90 |
| చెక్ బౌన్స్/చెల్లుబాటు కాని చెక్ | చెక్కు మొత్తంలో 2% (కనిష్టంగా 350 మరియు గరిష్టంగా రూ.500) |
| స్టేట్‌మెంట్‌ని తిరిగి పొందడం | ప్రతి స్టేట్‌మెంట్‌కు రూ. 100 ( >2 నెలలు) |
| చార్జ్ స్లిప్ తిరిగి పొందడం | ప్రతి స్టేట్‌మెంట్‌కు రూ. 225 ( >2 నెలలు) |
| **ఆలస్యంగా చెల్లింపులు** | రూ. 0 - రూ. 200 ల మొత్తం బకాయికి నిల్<br>రూ. 200 నుంచి రూ. 500 వరకు ఉండే మొత్తం బకాయికి రూ. 100<br>రూ. 500 నుంచి రూ. 1000 వరకు ఉండే మొత్తం బకాయికి రూ.200<br>రూ. 1,000 కంటే ఎక్కువ మరియు రూ. 1000 వరకు ఉండే మొత్తం బకాయికి రూ. 500; రూ. 10,000 కంటే ఎక్కువగా ఉన్న మొత్తం బకాయికి రూ. 750. |
| ఓవర్ లిమిట్ | ఓవర్ లిమిట్ యొక్క 2.5% (కనిష్టంగా రూ.500) |
| కార్డ్ రీ ప్లేస్‌మెంట్ | రూ. 100 |
| ఎమర్జెన్సీ కార్డ్ రీ ప్లేస్‌మెంట్ (విదేశాలకు వెళ్లినప్పుడు) | వాస్తవ ఖర్చు (కనీసం. $175) |
| విదేశీ కరెన్సీ లావాదేవీలు | కన్వర్షన్ మార్క్ : 3.5% |
| రివార్డుల రిడంప్షన్ ఫీజు | రూ. 99 |
| **సర్‌ఛార్జీ** | |
| రైల్వే టిక్కెట్లు- రైల్వే కౌంటర్లు | లావాదేవీ మొత్తం యొక్క రూ. 30 + 2.5% |
| రైల్వే టిక్కెట్లు - www.irctc.co.in | లావాదేవీ మొత్తంలో 1.8% + సర్వీస్ ఛార్జ్, వర్తించే మేరకు |
| పెట్రోల్ మరియు ఇతర ఉత్పత్తులు/సర్వీసులు అమ్మబడింది | సిగ్నేచర్ మరియు ప్లాటినం కార్డులకు రూ. 500 నుంచి రూ. 4000 వరకు, ఇతర అన్ని కార్డుల కొరకు రూ. 500 |

| | |
|---|---|
| | నుంచి రూ. 3000ల మధ్య చేయబడ్డ ఏకైన లావాదేవీ కొరకు 2.5% సర్‌ఛార్జ్ రద్దు చేయబడుతుంది (అన్ని వర్తించబడే టాక్సులు + ఇతర ఛార్జీలు మినహాయించబడతాయి.) |
| పెట్రోల్ పంప్ వద్ద | సిగ్నేచర్ మరియు ప్లాటినం కార్డుల కొరకు ప్రతి క్రెడిట్ కార్డు ఖాతాకు ప్రతి స్టేట్‌మెంట్ సైకిల్‌కు రూ. 250; ఇతర అన్ని కార్డులకు ప్రతి క్రెడిట్ ఖాతాకు రూ. 100 ల గరిష్ట సర్‌ఛార్జ్ రద్దు చేయబడుతుంది.<br><br>సిగ్నేచర్, మరియు ప్లాటినం కార్డుల కొరకు రూ. 500 కంటే లావాదేవీ మొత్తం యొక్క 2.5% (కనిష్టంగా రూ. 10) 10) రూ. 500 కంటే తక్కువ లావాదేవీ మొత్తాలకు & > రూ. 4,000 సిగ్నేచర్ & ప్లాటినం కార్డులకు; మొత్తాలు < రూ. 500 & > రూ. ఇతర అన్ని కార్డులకు రూ. 3000 |
| కస్టమ్ డ్యూటీ యొక్క చెల్లింపులు | లావాదేవీ మొత్తం యొక్క 2.25% (కనిష్టంగా రూ. 75) |

పైన పేర్కొన్న ఫీజులు, వడ్డీ మరియు ఛార్జీలపై అనువర్తించబడే టాక్సులు అన్నీ ఛార్జ్ చేయబడతాయి.

కార్డుదారుని యొక్క కార్డు కొరకు చేయబడ్డ అన్ని చెల్లింపులు కూడా కనీస బకాయి మొత్తాలు (దీనిలో అనువర్తించబడే అన్ని టాక్సులు + లోన్ ప్లాన్‌లపై ఈఎమ్ఐ + మొత్తం బకాయిలో 5%), ఫీజులు & ఇతర ఛార్జీలు, వడ్డీ ఛార్జీలు, బ్యాలెన్స్ బదిలీ బకాయిలు, కొనుగోలు బకాయి మరియు క్యాష్ అడ్వాన్సులకు సర్దుబాటు చేయబడుతుంది.

*

# కార్డు ఫైనాన్స్ ఛార్జ్ అనేది డైనమిక్ మరియు కార్డుదారుని యొక్క వినియోగం మరియు చెల్లింపు సరళిపై ఆధారితమైనది మరియు నియతకాలానుసారంగా సమీక్షకు లోబడి ఉంటుంది.